RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 12 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

- చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం
- "సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి
- సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం
- సోమ్‌నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో మోదీ



# కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు



- టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి
- ఎల్‌బీ స్టేడియంలో విద్యా వారోత్సవాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా వ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని వెల్లడి
- 4 అంశాలలో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని వ్యాఖ్య

**అక్షర మేధ న్యూస్ హైదరాబాద్**

విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ రంగంలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని తెలపారు. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని, అప్పటి నుంచి దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించామని, ఉత్తమ విద్యా ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని వెల్లడించారు. హైదరాబాద్ లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల పోస్టులను - మిగతా 3లో

## తెలంగాణలో కొత్త వాహనాల జోరు

- రోజుకు 2,900 వెహికిల్స్ కొనుగోళ్లు
- 2025-26లో మొత్తం 10.62 లక్షల కొనుగోళ్లు
- హైదరాబాద్‌కు పోటీగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు
- ఆఖరున ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్



**అక్షర మేధ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 10.62 లక్షల నూతన వాహనాలు రోడ్డెక్కాయి. అంటే సగటున రోజుకు 2,900 కొనుగోళ్లు జరిగాయని రవాణా శాఖ అధ్యయనంలో వెల్లడైంది. ఈ విషయంలో హైదరాబాద్ జిల్లా (1,97,539)తో రంగారెడ్డి (1,87,044), మేడ్చల్ (1,75,630) జిల్లాలు బలంగా పోటీ పడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మూడు జిల్లాల్లోనే మొత్తం 5.60 లక్షల వాహనాలు కొత్తగా వచ్చాయి. అంటే రాష్ట్రంలో 50 శాతం వాహన కొనుగోళ్లు ఇక్కడే జరిగాయని అర్థమవుతోంది. ఈ మేరకు గత ఏడాది రిజిస్ట్రేషన్లు, తదితర అంశాలపై రవాణా శాఖ కీలక - మిగతా 3లో



## జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో వీబీజీ రామ్‌జీ పథకం
- జులై ఒకటి నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ జారీ

## ఇక వారానికి 48 గంటలే పని

- ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపు
- కొత్త లేబర్ కోడ్‌లపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్
- కొత్త లేబర్ కోడ్‌లపై తుది నిబంధనలతో 30 గెజిట్లు
- మే 8, 9 తేదీల్లో ప్రచురించిన కేంద్రం
- కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు
- ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం



# అహింసా మార్గంలోనే కాంగ్రెస్



- తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నాం
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తాం
- కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలి
- మా పార్టీలు, ఐడియాలజీ వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్న సీఎం

**అక్షర మేధ న్యూస్ హైదరాబాద్**

తమతో కలిసి రావాలన్న ప్రధాని పిలుపును స్వాగతిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రధాని మోదీతో అధికారిక కార్యక్రమంలోనే పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అందులో ఎలాంటి రాజకీయాలకు తావులేదన్న సీఎం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. వికసిత్ భారత్ లాగే విజన్ -2047 సాధనకు కేంద్రంతో కలిసి నడుస్తామని పునరుద్ఘాటించారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఎన్నిసార్లు కలిసినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన - మిగతా 3లో



## విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి

- ఆదా చేయడంతో పాటు సంపాదించాలి కూడా
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై కీలక వ్యాఖ్యలు
- విదేశీ మారక ద్రవ్య వ్యయాన్ని తగ్గించాలని విజ్ఞప్తి
- సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

## బండి భగీరథ్‌పై విచారణ మొదలుపెట్టండి

- డీజీపీకి రేవంత్‌రెడ్డి ఆదేశం
- బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్న
- సిబ్బంది బిజీగా ఉన్నారన్న డీజీపీ
- కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని కూకట్‌పల్లి డీసీపీకి ఆదేశం



**అక్షర మేధ న్యూస్ హైదరాబాద్**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని సీఎం ప్రశ్నించారు. కేసు - మిగతా 3లో



## ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ఇతర పార్టీల నేతలతో కూడా!
- వైకో, అన్బుమణి, సీమన్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్
- మంగళవారం వీసీకే నేత తరుమావళవన్‌ను కూడా కలవనున్నట్లు సమాచారం!

మహాన్ న్యూస్

# జాజుల శ్రీనివాస్ గౌడ్ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు బీసీ బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వారి యొక్క ధర్మపత్ని మీ ఇద్దరికీ పెళ్లిరోజు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు శ్రీనివాస్ గౌడ్ గారు బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీల బాగోగుల కోసం బీసీలకు 42% రిజర్వేషన్ కోసం అహర్నిశలు కృషి చేస్తూ బీసీలను చట్టసభల్లో పంపించడం కోసం వారి యొక్క సేవలు మరువలేనివి మరియు నేను కూడా మా అన్నగారు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి యొక్క ఆధ్వర్యంలో చిరంజీవులు గారు ఎక్కడ బీసీ మీటింగ్ పెట్టిన ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టిన అక్కడ వాలిపోయే కర్నాటి మనోహర్ మరియు ఆ యొక్క సమావేశాలలో ఆ యొక్క ప్రెస్ కాన్ఫరెన్స్ లో తరచుగా నాతో కలుస్తూ చిరునవ్వు చిందిస్తూ పలకరించే నా తమ్ముడు బీసీ బిడ్డ జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి వారి ధర్మపత్ని కి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మరియు నీవు గీత కార్మికునివి నేను నేత కార్మికుని గీతా నేత ఈ రెండు కలిస్తే తెలంగాణలో రాబోయే రోజుల్లో కాబోయే ఎమ్మెల్యేలు మన యువకులే అని నేను సగర్వంగా తెలియపరుస్తా ఉన్నాను ఎందుకనగా మొన్న జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో చాలామంది సర్పంచులుగా ఉపసర్పంచులుగా మరియు మునిసిపల్ చైర్మన్గా వైస్ చైర్మన్గా కౌన్సిలర్ గా చాలామంది బీసీ బిడ్డలు గెలిచినందుకు అందులో ముఖ్యంగా గౌడ సామాజిక వర్గానికి చెందినటువంటి యువకులు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన యువకులు నేత కార్మికులు చేనేత కార్మికులు గీత కార్మికులు గీత యువకులు నేత యువకులు మరియు విద్యావంతులు మేధావులు యువ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక శాతం ఇంచుమించు 62% మన బీసీ వాళ్లే గెలిచినందుకు సంతోషం వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనను ప్రారంభిస్తున్నందుకు మరియు నియోజకవర్గాల పునర్విభజనలో మన తెలంగాణ రాష్ట్రంలో ఒకవేళ పునర్విభజనను జరిపిస్తే మన రాష్ట్రానికి కూడా పునర్విభజనలో సుమారు ఒక 50 నుండి 60 ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయని మరి అప్పుడు మన బీసీ యువకులు యువతులు విద్యావంతులు మీరందరూ కూడా సిద్ధంగా ఉండాలని కోరుకుంటూ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి యొక్క అభిమానిగా అన్నగారు చిరంజీవి గారు వారు కూడా మన జాతి కోసం మన బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీల బాగోగుల కోసం రెండు సంవత్సరముల నుండి కాలుకు గజ్జ కట్టుకొని 24/7 సేవలందిస్తున్నాడు మరియు వారితో పాటు నేను కూడా కర్నాటి మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ అన్నగారికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న కర్నాటి మరియు మా తమ్ముడు జాజుల శ్రీనివాస్ గౌడ గారికి మరొకసారి మీకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు నిండు నూరేళ్లు యురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్




# దుబ్బాక కళాశాలలో విద్యా వారోత్సవాలు

**మహాన్ న్యూస్,దుబ్బాక: మే 11:** తెలంగాణ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దుబ్బాక మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి, ఒకటవ వార్డు కౌన్సిలర్ కోటగిరి రమ్య రాజేష్, దుబ్బాక ఎంఈఓ జే ప్రభుదాస్ విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు డిజిటల్ తరగతుల నిర్వహణ కోసం మంజూరైన డిజిటల్ ప్యానెల్ లను వాయిస్ చైర్పర్సన్ సులోచన, కౌన్సిలర్ రమ్య ప్రారంభించారు. అనంతరం కళాశాల అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను కౌన్సిలర్ రమ్య ఎంఈఓ ప్రభుదాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని వసతులతో కూడిన గదులు, అన్ని గ్రూపులకు అనుభవం కలిగిన లెక్చరర్లు ఉన్నారన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు కళాశాల లెక్చరర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్తగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, టిఫిన్, స్నాక్స్ అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు కూడా అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తమ పిల్లలకు వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## అందరూ ఆహ్వానితులే తేదీ మే 12న నర్సంపేటలో జరుగు శత జయంతి మద్ది కాయల ఓంకార్ గారి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభ, ఎం సి పి ఐ( యు) పార్టీ.

**మ హన్ న్యూస్ మే 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** వరంగల్ జిల్లా నర్సంపేట ఏరియాలో జరుగు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకారి శతజయంతి వేడుకలు మే 12వ తేదీన నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణములో ఎం సి పి ఐ( యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి దీనికి అందరూ ఆహ్వానితులే అని పేపర్ ప్రకటనకు విడుదల చేసిన కామ్రేడ్ గాధగోని రవి రాష్ట్ర కార్యదర్శి.




## అత్యాచారం నిందితుడు బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

చట్టం అందరికీ. సమానము లిఐనప్పుడు

పోక్సో కేసు నమోదైన నిందితున్ని ఎందుకు అరెస్ట్ చేయలేదులి

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవి నుండి

బండి సంజయ్ ను వెంటనే తొలిగించాలి

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల మాజీ జెడ్పీటీసీ తనయుడు ఎదిర రామకృష్ణ

**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 11:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మైనర్ యువతి కుటుంబానికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల మాజీ జెడ్పీటీసీ ఎదిర రామకృష్ణ డిమాండ్ చేశారు. 17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి, అత్యాచారానికి పాల్పడి ఆమె జీవితంతో చెలగాటమాడిన సాయి భగీరథపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను కోరారు. చట్టం ముందు అందరూ సమానులే అనే విధంగా పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని వారు హితవు పలికారు. సాయి భగీరథ తన తండ్రి అధికార బలంతో గతంలో కూడా విద్యాసంస్థల్లో ర్యాగింగ్, భౌతిక దాడులు మరియు సహ విద్యార్థులపై అరాచకాలకు పాల్పడటం పరిపాటిగా మారిందని నేతలు ఆరోపించారు. మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడటమే కాకుండా, ఎదురుగా 'హనీ ట్రాప్' కేసులు పెట్టి దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్న



## ఈ రోజు నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో డా ప్రీతమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవన ప్రారంభోత్సవ



**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక** తేదీ 11/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి.నల్లోల్ల లక్ష్మణ్. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిని ప్రారంభించి, వినూత్న వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఆధునిక సాంకేతికతతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులను అభినందించి, ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, నాయకులు వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## లికళ్యాణలక్ష్మి షాదీ లిముబారక్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేత

**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 11:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కౌన్సిలర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగయ్య, అధికారులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ 5 ఫిట్ నెస్ జిమ్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 11** కందుకూరు మండల కేంద్రంలో కొత్త గూడ ఎక్స్ రోడ్ వద్ద జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి రోజు ఒక గంట సేపు జిమ్ చేయాలనీ సూచించారు. ట్రైనర్ అందుబాటులో ఉంటూ జిమ్లో మహిళలు మరియు పురుషులకు జిమ్ చేసుకునే విధంగా సదుపాయాలన్నాయి అని జిమ్ యజమానులు దొడ్డ కీర్తి కుమార్ రెడ్డి, కుమ్మరి నరేష్, చిన్నారెడ్డి పాండు, జైపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి మహేశ్వరం మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ సబితా ఇంద్ర రెడ్డి గారుబీఆర్ఎస్ మండల్ అధ్యక్షుడు మన్నె జయేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు కాకి దశరథ,కాసుల రామకృష్ణ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మాజీ డైరెక్టర్లు సామ ప్రకాష్ రెడ్డి ,దేవీలాల్ నాయక్,డైరెక్టర్లు పొట్టి ఆనంద్,సర్పంచ్ కృష్ణ,సురసాని శేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ,మాజీ ఎంపీటీసీ సురేష్ ,మహమ్మద్ ఆలి,సామ మహేందర్ రెడ్డి,అఖిల్ కుమార్,నరేందర్,రాజు,ముఖిం తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సార్ కార్యక్రమం పై అవగాహన సదస్సు ఎన్.ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాలులో.

**మ హన్ న్యూస్ మే 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు చింతల్ సర్కిల్ పరిధిలోని చింతల్ మరియు రంగారెడ్డి నగర్ గిరి నగర్ డివిజన్లో ముఖ్య నాయకులతో ఈరోజు ఎన్ఆర్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా సర్ పేరుతో 2002 జనాభా లెక్కల ప్రకారం ఎంత మంది ఓటర్లు ఉన్నారు వారి వివరాలను సేకరించి నూతన ఓటర్లుగా నమోదు చేయనున్నారు కాబట్టి బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లను తొలగించకుండా అప్రమత్తంగా ఉండేవిధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యదర్శులు క్రింది క్షేత్రస్థాయిలో పనిచేయాలని తెలియజేశారు అదేవిధంగా 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు అందరూ నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు అది మన బాధ్యతతో సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి ప్రతి ఓటు కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల అధికారులు బిఎల్వోలు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారు వారికి సరియైన సమాచారం అందించి కార్యక్రమంలో నిష్పక్ష పాత్రముగా సర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరి నగర్ చింతల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూన కృష్ణ గౌడ్ హనుమాన్ మాల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సహా కుటుంబీకుల కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

**మోహన్ న్యూస్ మే 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జగదీర్ గుట్ట పాపిరెడ్డి నగర్ లోని హనుమాన్ ఆలయంలో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారి తనయుడు కూన కృష్ణ గౌడ్ హనుమాన్ మాల ధార ధరించిన నేపథ్యంలో ఈరోజు వారి యొక్క ఇరుముడి కార్యక్రమముల సందర్భంగా కుటుంబ సభ్యులు తో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరము హనుమాన్ మాల ధార స్వాములతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొని అంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. తదనంతరము స్వాములు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు స్థానిక హనుమాన్ స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చాక్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాదరి సుధాకర్

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 11/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్ నర్సాపూర్ మండల్ లో చాక్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సుధాకర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఐకేపీ సిసి ముత్యం సాయన్న అశోక్ ఉప సర్పంచ్ కళ్యాణ్ ప్రవీణ్ గ్రామ పెద్దలు ఖదీర్ ఎండి నజీర్ సాగర్ పటేల్ జెడ్ల రాజేశ్వర్ చిన్నయ్య సతీష్ సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు



మహాన్ న్యూస్

# పరీక్షల ఉత్తీర్ణత లో అత్యధిక మార్కుల పొందిన ప్రతిభావంతులైన విద్యార్థుల కు సన్మానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ..







**ఎమ్మిగనూరు : మే : 11 ( మహాన్ న్యూస్ )** ఎంఎస్ జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని మచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (మ్ర్గాన +అతీశ్రీం గాఎప్త్రశీశీశ్రీ)లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినుల సన్మాన కార్యక్రమం మరియు పతకాలు, ప్రశంసా పత్రాల ను ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి అందచేశారు. దకార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 550కు పైగా మరియు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను పతకాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. సందర్భంగా విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేసిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక తమకు ఎంతో ఉపయోగపడిందని, ఉన్నత మార్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. విద్యార్థులను పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి చేరుకోవడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి తన విద్యార్థులకు అందించే చిక్కి . బ్యాగుల పై తన పేర్లు తో బొమ్మలు రంగులు వేసుకొని విద్యావ్యవస్థ ను భ్రష్టు పెట్టించాడని .ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కథలాపూర్ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలంలో పర్యటించిన ఆయన తండ్రియాల గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు రూ 90 లక్షల 10 వేల విలువైన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, అలాగే రూ.7 లక్షల 87 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో భరోసానిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నుంచి విద్యా వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో ఉన్న కొన్ని నిబంధనలను సవరించి నిజమైన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, రైతులకు సాగునీరు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎడమ కాలువల పరిధిలో కలికోట నుండి చింతకుంట వరకు భూసేకరణకు సంబంధించి రూ.45 కోట్ల నష్టపరిహారాన్ని రైతులకు అందించామని వెల్లడించారు. ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కథలాపూర్ మండల పరిధిలో గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




దూలూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.

# జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ పథకం జులై ఒకటి నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ వెలువరించింది. జులై ఒకటి నుంచి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వీబీజీ రామ్‌జీ పథకం అమలవుతుందని పేర్కొంది. ఉపాధిహామీ పథకం స్థానంలో కొత్త పథకం వచ్చినప్పటికీ కూలీలకు ఎలాంటి అంతరాయం లేకుండా పని దినాలు లభిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. ఉపాధిహామీ కింద జారీచేసిన జాబ్ కార్డులు ఈ-కేవైసీ పూర్తయి ఉంటే కొత్త కార్డులు జారీచేసే వరకూ చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ఒకవేళ ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నప్పటికీ కూలీలకు పని కల్పిస్తారని తేల్చిచెప్పింది. జాబ్ కార్డులు లేని వారికి గ్రామ పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించింది. వీబీజీ రామ్‌జీ పథకం విధివిధానాలు, వేతన చెల్లింపులు, సమస్యల పరిష్కార వ్యవస్థకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. ఈ విషయంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సంప్రదించాల్సి ఉందని పేర్కొంది.

**'గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో చారిత్రాత్మక మార్పు'**

మరోవైపు, వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా, భారత గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో ఇది ఒక చారిత్రాత్మక మార్పు అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. ఈ పథకం ద్వారా జీవనోపాధి భద్రత, గ్రామీణ ఆదాయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని పేర్కొంది. ఇక, వేతన చెల్లింపుల్లోనూ స్పష్టమైన చర్యలకు ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. కార్మికుల బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలోనే వేతనాలు జమ చేస్తామని వెల్లడించింది. మస్టర్ రోల్ ముగిసిన 15 రోజుల్లోగా లేదా వారానికోసారి వేతనాలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఆలస్యం అయితే కార్మికులకు పరిహారం చెల్లించే నిబంధనలు కూడా



ఉంటాయని పేర్కొంది.

**ఈ కొత్త చట్టంతో బెనిఫిట్స్ ఏంటి?**

ఇదిలా ఉండగా, వీబీజీ రామ్?జీ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ కల్పించనున్నట్లు కేంద్రం ఇదివరకే పేర్కొంది. ప్రస్తుతం ఎంఎన్‌ఆర్‌ఈజీఏ కింద అమల్లో ఉన్న 100 రోజుల ఉపాధి హామీతో పోలిస్తే ఇది 25 రోజులు ఎక్కువ. గ్రామీణ జీవనోపాధి భద్రత, ఆదాయ వృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ చట్టం తోడ్పడుతుందని కేంద్రం చెబుతోంది. మరోవైపు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కోసం రూ.95,692 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాల వాటా కలిపితే మొత్తం వ్యయం రూ.1.51 లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేసింది. ఇది గ్రామీణ ఉపాధి రంగంలో ఇప్పటివరకు చేసిన అత్యధిక కేటాయింపులలో ఒకటని ప్రభుత్వం వెల్లడించింది.

**గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నం : కాంగ్రెస్**

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది కేవలం ప్రచారానికే పరిమితమైన చర్య అని ఆరోపించింది. గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. కొత్త చట్టం గురించి ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. జులై 1 నుంచి అమలు చేయాలంటే ఇప్పటికి అన్ని నిబంధనలు సిద్ధంగా ఉండాల్సిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో అర్థవంతమైన చర్చలు జరపకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆరోపించారు. ఈ చట్టం ఇచ్చే ఏకైక గ్యారంటీ అధిక కేంద్రీకరణ మాత్రమేనని ఆయన? వ్యాఖ్యానించారు. గ్రామీణ భారత కుటుంబాల ఉపాధి హక్కు, వేతన హక్కులను కేంద్రం దెబ్బతీస్తోందని ఆయన మండిపడ్డారు.

# లైంగిక వేధింపులకు పాల్పడ్డ బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలి...



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 11/5/2026 నిర్మల్ జిల్లా పతినిధి.నల్లోల్ల లక్ష్మణ్ బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ కిషన్ రెడ్డి లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు అయిన బండి సాయి భగీరథ్ ని వెంటనే అరెస్టు చెయ్యాలని బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కె. రామ్ కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నిర్మల్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఓసిఎస్ఓ చట్టం కింద కేసు నమోదు అయిన 24 గంటల్లో అరెస్టు చేయాలని నిబంధనలు ఉన్నా కూడా వాటిని అమలు చేయకుండా, గత మూడు రోజులుగా పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పోలీసుల చర్యలు చూస్తే నిందితుడిని తప్పించే ప్రయత్నం జరుగుతోందని ప్రతి ఒక్కరికి తెలిసిపోతుందఅన్నారు. ఈ సంఘటన ద్వారా కాంగ్రెస్, బిజెపిల అక్రమ సంబంధం బయటపడిందని, నిందితుడి తండ్రి కేంద్ర ప్రభుత్వం లో అత్యంత శక్తివంతమయిన పదవి లో ఉండటం వలన బాధితురాలిని ప్రభావితం చేసే అవకాశం ఉంది కాబట్టి బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బాదితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే రక్షణ కల్పించాలన్నారు. ఎదైనా జరగరానిది బాలిక కుటుంబానికి జరిగితే పూర్తిబాధ్యత బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి లే బాధ్యత వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మీడియా హక్కులను కాలరాస్తూ.. బండి సంజయ్ కుమారుడి ఘటనకు సంబంధించిన ఏ న్యూస్ కూడా మీడియాలో రాకుండా మేనేజ్ చేశారని ఆరోపించారు. ప్రతిరోజు మీడియా డిబేట్లలో మహిళల రక్షణ కోసం ఊదరదరగొట్టే ప్రసంగాలు చేసే బీజేపీ, కాంగ్రెస్ మహిళా నేతలు ఇప్పుడు ఈ ఘటనపై ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. భగీరథ్ నిరపరాధి అయితే అది రుజువయ్యేంత వరకు మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చెయ్యాలి. లేదా ప్రభుత్వం బర్తరఫ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. స్వయంగా బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్ ను పోలీసులకు అప్పగించి తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇప్పటికైనా పోలీసులు పక్ష పాత వైఖరిని వీడి వెంటనే భగీరథ్ ని అరెస్ట్ చెయ్యాలని రామ్ కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, నాయకులు మహేష్ రెడ్డి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ బండి సంజయ్ కొడుకుని వెంటనే అరెస్ట్ చెయ్యాలి




అమరేశ్వరి, ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం నాయకురాలు

జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

లండన్ : ఓ బాలిక పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ లైంగిక దాడి యత్నం చేయడమే కాకుండా ఇటీవల బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడినప్పుడు వారు తెలియజేసిన వివరాలు ఒళ్లు గగుర్పొడిచేలాగా ఉన్నాయని, సభ్య సమాజం తల దించుకొనేలా ఉన్నాయని చాలా బాధ కలిగిందని ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం నాయకురాలు అమరేశ్వరి తెలిపారు. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ కేసు నమోదయినప్పటికీ అరెస్ట్ చెయ్యకపోవడం అత్యంత దారుణమని వెంటనే అరెస్ట్ చెయ్యాలని ఎన్నారైల పక్షాన అమరేశ్వరి డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మీడియా ద్వారా అందిన సమాచారం మేరకు బండి సంజయ్ బాధిత కుటుంబాన్ని బెదిరించాడని అలాగే పోలీసులు కూడా తమ విధులని సక్రమంగా నిర్వహించలేదనేది స్పష్టం అవుతుందని కాబట్టి నిష్పక్షపాత విచారణ జరిపి బండి సంజయ్ తో పాటు పోలీసుల పై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుందని, కాబట్టి కోర్టులు దీన్ని సూమోటాగా స్వీకరించి బాధిత కుటుంబానికి, ముఖ్యంగా మైనర్ బాలికకు న్యాయం జరిగేలా అన్ని వ్యవస్థలు పార్టీలు సంస్థలు, వ్యక్తులు మీడియా సంస్థలు సంఘటితంగా కృషి చెయ్యాలని ఇలాంటి పరిస్థితి రేపు ఎవరికీ రాకుండా చూసుకోవాలని ఒక మహిళగా ఇలాంటి సంఘటనలు చూస్తుంటే భయం వేస్తుందని అమరేశ్వరి ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర సహాయ మంత్రిగా బండి సంజయ్ కి కొనసాగే అర్హత లేదని ప్రధాన మంత్రి మోదీ గారు వెంటనే చర్యలు తీసుకొని బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేసారు . ఇంకా ప్రభుత్వం బండి సంజయ్ కి కొమ్ము కాస్తూ కాపాడాలనే ప్రయత్నం చేస్తే పోరాటం ఉధృతం చేస్తామని, ఎన్నారై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కూర్మాచలం నవీన్ రెడ్డి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతికి మహిళా కమీషన్లకు ఇతర బాధ్యతగా సంఘాలకు లేఖలు రాస్తామని అమరేశ్వరి హెచ్చరించారు.

మహాన్ న్యూస్

## పలు వివాహా కార్యక్రమాల లో పాల్గోని వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



11/05/2026, సోమవారం. చందర్లపాడు మండలం తుర్లపాడు శివారు కొత్తకంచల గ్రామం లో గుడేటి శేషయ్య గారి కుమారుని వివాహం. నందిగామ పట్టణం కమ్మకళ్యాణ మండపం నందు పులి అంథోని రాజు గారి కుమార్తె వివాహా రీసెప్షన్ కార్యక్రమం. నందిగామ మండలం రాఘవాపురం గ్రామం లోని జూ× చర్చి నందు కటారపు ప్రకాష్ గారి కుమారుని వివాహా కార్యక్రమాల లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గోని వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కబ్జాల విషయంలో మేడ్చల్ కలెక్టరేట్ కు ప్రజావాణిలో వినతి పత్రాలతో సమర్పించి, ప్రజా భవన్లో ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్ మనసులో మాట.





**మ హన్ న్యూస్ మే 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం లోని సర్వేనెంబర్ 329, 342, 326, 3శ7 జగదిరి గుట్టలోని 348/1 లలో గల ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను గతంలో హైడ్రా అధికారులు కూల్చివేసినప్పటినుంచి కబ్జాలు తగ్గుముఖం పట్టగా మళ్లీ నేడు కబ్జాలు పెరిగిపోతున్నాయని, కబ్జాలను ప్రోత్సహిస్తున్న అధికారులను వెంటనే బదిలీ చర్యలు చేపట్టాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేటిలో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం తో ఫిర్యాదు చేయడం జరిగినది. గతంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన సుధాకర్ నేడు మళ్లీ డిప్యూటీ తాసిల్దారుగా రావడంలో కబ్జాలు పెరిగాయి. అని కబ్జాదారులకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి కాబట్టి ఈ కబ్జాల వెనుకలో ఎవరు ఉన్నారో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి అధికారులను వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేయాలని కోరారు. అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడకుండా కబ్జాదారులకు సహకరిస్తే మళ్లీ పేద ప్రజలు మోసపోయే ప్రమాదం ఉన్నదని దానివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అలాంటి సంఘటనలు మరోసారి పునర్వావృతం కాకుండా వెంటనే దృష్టి సారించాలని కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ విషయంపై ప్రజాభవన్లో ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామని మనసులోని మాటను పేపర్ ప్రకటనకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, శంకర్, రచ్చ కిషన్, ధర్మేంద్ర, సత్య ప్రసాద్, మండల కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి కానుకగా 10116 ఇచ్చిన కందుకూరు ఉప సర్పంచ్ మమత వెంకటేష్ గౌడ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 11** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం కందుకూరు చౌరస్తా లో పేదింటి ఆడపడుచు బిడ్డ కి పెండ్లి కానుక గా ఉప సర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్ గారు 10116 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు సరికొండ జగన్ బంటారం శ్రీనివాస్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి ఫయ్యు గణేష్ రెడ్డి తదితరులు పాల్గొనారు

## పేద కుటుంబానికి అండగా నిలిచిన 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్



**మహాన్ న్యూస్,దుబ్బాక మే 11** ?దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో నివసించే దొమ్మాట సత్తవ్వ - రాజయ్య కుమార్తె రజిత వివాహ సందర్భాముగా స్థానిక వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ?ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సదరు పేద కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో, తన వంతు సహాయంగా క్వింటల్ బియ్యంను స్వయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు.?ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌తో పాటు స్థానిక వార్డు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, వివాహం చేసుకుంటున్న రజితకు శుభాకాంక్షలు తెలిపారు.?"వార్డులో ఏ పేద కుటుంబానికి కష్టం వచ్చినా తన వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని" ఈ సందర్భంగా కౌన్సిలర్ సురేష్ పేర్కొన్నారు.?కౌన్సిలర్ చేసిన ఈ సహాయానికి వార్డు ప్రజలు,యువత అభినందిస్తున్నారు.


## లాంగ్ జంప్‌లో సత్తా చాటిన సాత్విక

లి దౌల్తాబాద్ మండలంలో ని గువ్వలేగి గ్రామానికి చెందిన సాత్విక

**మహాన్ న్యూస్ ,దౌల్తాబాద్, మే 11:** దౌల్తాబాద్ మండలం గువ్వలేగి గ్రామానికి చెందిన కట్టెగుమ్ముల సాత్విక లాంగ్ జంప్ క్రీడలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో మెరిసింది. గతంలో నిర్వహించిన జిల్లా స్థాయి లాంగ్ జంప్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్న సాత్విక, హనుమకొండలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండో స్థానం సాధించి సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడంతో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అల్లిశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, క్రీడాకారులు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ, క్రీడల్లో మరింత కష్టపడి జాతీయ స్థాయిలో కూడా రాణించాలనే లక్ష్యంతో సాధన కొనసాగిస్తున్నానని తెలిపారు.



## సామల సదా శివ రావు జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ తెలుగు కవి మరియు రచయిత సామల సదాశివ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ వీరి యొక్క జననము, 11,5,1928, ఆ రోజున జన్మించినాడు మరియు వీరి యొక్క మరణం, 7,8,2012, ఆ రోజున మరణించిన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత తెలంగాణకు చెందిన తెలుగు ఉర్దూ రచయిత హిందుస్తానీ సంగీత పండితుడు హిందుస్తానీ సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠక లోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత ఈయన జన్మస్థలం అదిలాబాద్ జిల్లా దాహే గావు మండలం తెలుగు పల్లె గ్రామం వీరి యొక్క మరణ స్థలం అదిలాబాద్ జిల్లా ఇతర పేర్లు సామా సదాశివ ప్రసిద్ధి ఉర్దూ రచయిత హిందుస్థాని సంగీత పండితుడు సదాశివ కొమురం భీమ్ జిల్లా దాహేగావ్ మండలం తెలుగు పల్లె గ్రామం 1928 మే 11న జన్మించినాడు సామల సదాశివ పేరు వినగానే మనకు మలయ మారుతాలు సంగీత శిఖరాలు యాది వంటి వ్యాక సంకనాలు గుర్తుకొస్తాయి ఇంకా అంజద్ ఉర్దూ సాహిత్య చరిత్ర మౌలానా రూమి మస్కతి ఉర్దూ కవుల కవిత సామాగ్రి మిర్జా గాలిబు జీవితము రచనలు ఉర్దూ సాహిత్య చరిత్ర అబారాడము వంటి రచనలు తో మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలు గోచరిస్తాయి సదాశివ కు తెలుగు సంస్కృతం హిందీ ఇంగ్లీష్ ఉర్దూ ఫార్సీ మరాఠా భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్నది ఉర్దూ పత్రిక సియాసత్ లో సదాశివ వ్యాసాలు అనేక ఏళ్లుగా ప్రచురించబడ్డాయి మలయమారు తల్ల అతడు మనకు హిందుస్తానీ సంగీత ప్రపంచాన్ని అందులోని మేటి కళాకారుల్ని వారి గొప్పతనాన్ని ఆత్మాభిమానాన్ని కళ్ళకు కట్టినట్టు వివరిస్తాడు ముచ్చట్ల రూపంలో మనసుకు హత్తుకు పోయేటట్లు చెప్పడం అతనికున్న ప్రత్యేకత అతని భాషా శైలి చాలా సహజ సుందరంగా ఉంటాయి వస్తాద్ అబ్దుల్ కరీం ఖాన్ హీరా భాయ్ బరోడేకరు బడే గులాం అలీ ఖాన్ అల్లా ధియా ఖాన్ బేగం అక్కుతార్ గంగుబాయి హంగల్ కేసరి భాయ్ ఖేర్కర్ వస్తాద్ అంజాతుల్లా ఖాన్ ఇలా ఎందరో సంగీత విధ్వాన్సులు వారు ఆలపించిన విధివిధానాలు సదాశివ మనకు విస్తరిస్తాడు తరువాత ఇక మనము హిందుస్తానీ రాగాలని రేడియోలలో గాని క్యాసెట్ల రూపంలో గాని ఇంటర్నెట్లను గాని వినకుండా ఉండలేనంతగా మనలో హిందుస్థాని సంగీతం పట్ల అభిరుచి కలిగిస్తాడు నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన గంగుల జ్ఞానేశ్వర్ కోరుట్ల

జగిత్యాల బ్లడ్ డోనర్స్
ఆర్గనైజర్ భూషణరావుపేట గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ గౌడ్



**జగిత్యాల కథలాపూర్ మహన్ న్యూస్ మే 11** భూషణరావుపేట గ్రామానికి చెందిన రాగుట్ల భూమక్క అనారోగ్యంతో కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రక్తహీనత ఉండడం వలన వైద్యులు రక్తం అవసరం అని తెలుపగా జగిత్యాల బ్లడ్ డోనర్స్ ఆర్గనైజర్ శ్రీనివాస్ గౌడ్ ని సంప్రదించారు ఈ విషయం తెలిసిన వెంటనే కోరుట్లలోని గంగుల జ్ఞానేశ్వర్ కు తెలుపగా వెంటనే స్పందించి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందజేశారు జ్ఞానేశ్వర్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేముల రాము ధర్మపత్ని సౌజన్య గార్ల 36వ పెళ్లిరోజు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మీ అన్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు నా తమ్ముడు నాకు అత్యంత సన్నిహితుడు నేనంటే అభిమానం నా యొక్క అభిమాన తమ్ముడు వేముల రాము వారి యొక్క ధర్మపత్ని సౌజన్య గార్ల 36 సంవత్సరాల పెళ్లి రోజు వార్షికోత్సవ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిన్నుఅభిమానించే మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు నేడు మీరిద్దరూ భార్యాభర్తలు రాముని వలే సీత వలె మీయొక్క సంసారం మీ యొక్క జీవితము మూడు పూలు ఆరు కాయలు వలె కొనసాగాలని కోరుకుంటూ మీ కర్నాటి మరియు మీ యొక్క ధర్మపత్ని సౌజన్య గార్ల పెళ్లిరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో కొడుకులు కోడళ్ళతో బిడ్డలు అల్లులతో మనవలు మనవరాళ్లతో మంచి జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ అన్న కర్నాటి మనోహర్ మరియు మీ ఇద్దరి జంట ఎల్లవేళలా చిలుకా గోరింకల వలె రాముడు సీత వలె ప్రతిరోజు పచ్చ తోరణాలతో పవిత్రమైన హృదయాలతో మీరిద్దరు కూడా జీవితంలో మంచిగా జీవించి నా జాతికి నా పద్మశాలి సమాజాని కోసం నా నేత జాతి కోసం నా చేనేత జాతి కోసం చేయూతనిస్తూ ఎల్బీనగర్ పద్మశాలి సంఘంలో కీలక పాత్ర పోషిస్తూ మరియు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో దసరా మేళ కార్యక్రమంలో మీ అన్న కర్నాటి మనోహర్ మీ అందరికీ ఎల్లవేళలా సహకరిస్తూ ప్రతి సంవత్సరం దసరా మేళా కార్యక్రమంలో సుమారుగా ఒక ఐదు వేల నుండి 6000 నా పద్మశాలి సమాజం కోసం నా నేత సమాజం కోసం నా చేనేత సమాజ కోసం యావత్ తెలంగాణ ప్రజానీకం కోసం అహర్నిశలు కృషి చేస్తూ మరియు ఆ రోజు నేను నా కొడుకు నా నలుగురు అల్లుళ్ళు కూడా రెండు రోజులు అక్కడనే బస చేసి మంచి రుచికరమైన భోజనాలతో నా పద్మశాలి సమాజానికి నా నేత సమాజానికి నా చేనేత సమాజానికి నా యొక్క పర్యవేక్షణలో మీ అందరి యొక్క ఆశీర్వాదాలు తో మీ అందరి యొక్క ఆశీస్సులతో నేను అక్కడనే బస చేసి నాతో పాటు నా కొడుకు నా నలుగురు అల్లుళ్ళు అందరం కూడా మీ అందరికీ వడ్డిస్తూ మీ అందరిని పలకరిస్తూ మీ అందరి ఆశీస్సులు పొందుతూ మీ అందరి యొక్క సంతోషమే కర్నాటి మనోహర్ గారి సంతోషంగా భావిస్తూ మరియు కొత్తపేట చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి యొక్క నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు మా ప్రాంతవాసి మా నల్ల మల్ల ముద్దుబిడ్డ నిన్ను మరువదు మా పద్మశాలి గడ్డ అనే నినాదంతో ఆ యొక్క విగ్రహాన్ని అతి తొందరలోనే ఆవిష్కరించాలని ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నా తమ్ముడు పున్న గణేష్ గారికి వారి యొక్క సంఘ సభ్యులకు ఎల్బీనగర్ మహిళా సంఘ నాయకురాళ్లకు నా చెల్లెలకు నా అభిమానులకు నా మహిళ తల్లులకు మహిళా పులులకు మీ అందరికీ కూడా నేను కోరుకునే ముచ్చట ఒక్కటే మనందరం మీరంతా మేమంతా మనమంతా మన పద్మశాలి సమాజం అంతా మన నేత సమాజమంతా మన చేనేత సమాజం అంతా చేయూతనిస్తూ మీ యొక్క ఎల్బీనగర్ పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి యొక్క నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని అతి త్వరలోనే ప్రారంభించాలని ఆవిష్కరించాలని కోరుకుంటూ మీ అందరి అభిమానిని కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్ మరియు ఆల్ ఇండియా వివర్స్, ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం అనే నినాదంతో ముందుకు నడుస్తూ మీ అందరిని నడిపిస్తూ ప్రస్తుతం నా యొక్క వయస్సు 71 సంవత్సరములు మరి ఈ వయసులో కూడా నేను నా జాతికి నానేతకు నా చేనేతకు చేయూతనిస్తూ 24/7 సేవలందిస్తూ నేను ప్రతిరోజు ఉదయం బ్రహ్మ ముహూర్తం అనగా ఉదయం 3 గంటల నుండి 5 గంటల వరకు నా యొక్క కార్యక్రమాలు నా యొక్క ఆధ్యాత్మికత నా యొక్క తల్లితండ్రులకు నాయనమ్మ తాతలకు అమ్మమ్మ తాతలకు అందరికీ ఆ యొక్క భగవంతుని ప్రార్థిస్తూ యోగా చేస్తూ మెడిటేషన్ చేస్తూ ప్రపంచాన్ని మొత్తం నా యొక్క ఆధీనంలో తీసుకొని అందరికీ నేను ప్రతి రోజు ప్రతి దినం అను దినం అనుక్షణం ప్రతి దినం ప్రతి క్షణం మీ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతిరోజు నేను వార్తాపత్రికలలో నేను వార్తా వ్రాయడం జరుగుతూ ఉంటుంది నాకు కొన్ని వందల మంది కొన్ని 1000 మంది కొన్ని లక్షల మంది ఫోన్ చేసి నాకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ ఉంటారు సదా మీ సేవలో కర్నాటి మనోహర్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551